**పాఠశాల విద్యాశాఖ కమీషనరు గారి కార్యావర్తనములు**
**ప్రస్తుతం శ్రీ వాడ్రేవు చినవీరభద్రుడు, ఐ.ఎ.ఎస్.**

**సర్క్యులర్ ఆర్.సి.నెం:** స్పెషల్ -1/ పదవ తరగతి పరీక్షలు/ సూచనలు-2020 **తేది:** 25.02.2020

**విషయము:** పాఠశాల విద్య-పదవ తరగతి పరీక్షలు -మార్చి 2020- పరీక్షలకు విద్యార్థుల సంసిద్ధత గురించి కొన్ని సూచనలు-తెలియపరుచుట-గురించి

గుణాత్మక మదింపు సాధనకై G.O No.69 తేది 15-10-2019 మరియు G.O No 3 తేది 09-01-2020 ద్వారా పాఠశాల విద్యాశాఖ SSC పరీక్ష విధానంలో కొన్ని మార్పులు చేయడం జరిగింది.

2. ఈ విధంగా చేపట్టిన మార్పుల గురించి ఇప్పటికే విస్తృతంగా అవగాహన కల్పించడం జరిగింది. అయినప్పటికీ, ఈ మార్చినెలలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కాబోతున్న తరుణంలో మరొకమారు విద్యార్థులకు మరియు వారి తల్లితండ్రులకు గల కొన్ని ప్రశ్నలను, అపోహలను నివృత్తి చేయడం కోసం పాఠశాల విద్యాశాఖ కింది సమగ్ర వివరణను అందిస్తున్నది.

**ముఖ్యమైన మార్పులు**

- **ఇంటర్నల్ మార్కుల భారత్వాన్ని తొలగించడం :** 2020 విద్యాసంవత్సరం నుండి 20% ఇంటర్నల్ మార్కుల భారత్వాన్ని పబ్లిక్ పరీక్షల నుండి తొలగించడమైనది. అనగా విద్యా సంవత్సరంలో పాఠశాలలోనే జరిగే F.Aలు మరియు S.Aల మార్కులను ప్రధాన పరీక్షా మార్కులకై పరిగణలోనికి తీసుకోరు.

- **ఏకీకృత ప్రశ్నాపత్రం :** గతంలో మాదిరి పార్ట్ - A (ప్రధాన ప్రశ్నాపత్రం) పార్ట్ - B (బిట్ పేపర్) వేరువేరుగా కాకుండగా, లక్ష్యాత్మక ప్రశ్నలు కూడా కలిసిన **ఒకే ప్రశ్నాపత్రం** ఇవ్వబడుతుంది.

- **ప్రశ్నాపత్ర కూర్పు :** విద్యార్థి రాయవలసిన ప్రశ్నాపత్రాల సంఖ్యలో ఎటువంటి మార్పు లేదు. గతంలో లాగానే 6 సబ్జెక్టులను, 11 పేపర్లుగా రాయవలసి వుంటుంది. ఇంటర్నల్ మార్కులు లేవు కనుక విద్యార్థి ప్రతి సబ్జెక్టును 100 మార్కులకు పరీక్ష రాయవలసి వుంటుంది.

**సబ్జెక్టు వారి వివరాల పట్టిక**

3. అనుబంధంలో జతపరచడమైంది.

**ప్రశ్నపత్రంలో విభాగాలు**

4. ప్రశ్నపత్రంలో 4 విభాగాలు వుంటాయి.

- **లక్ష్యాత్మక ప్రశ్నలు** (సమాధానం ఒక పదం లేదా ఒక వాక్యంలో రాయవలసి వుంటుంది) - ఈ విభాగంలో ఐచ్ఛికానికి అవకాశం లేదు. అన్నింటికి సమాధానం రాయాలి.
- **అతి లఘు ప్రశ్నలు** (సమాధానం ఒక వాక్యం లేదా రెండు వాక్యాలలో రాయవలసి వుంటుంది) – ఈ విభాగంలో ఐచ్ఛికానికి అవకాశం లేదు. అన్నింటికి సమాధానం రాయాలి.
- **లఘు ప్రశ్నలు** (సమాధానం రెండు లేదా నాలుగు వాక్యాలలో రాయవలసి వుంటుంది) – ఈ విభాగంలో ఐచ్ఛికానికి అవకాశం లేదు. అన్నింటికి సమాధానం రాయాలి .
- **వ్యాసరూప ప్రశ్నలు** (సమాధానం ఎనిమిది లేదా పది వాక్యాలలో రాయవలసి వుంటుంది) – ఈ విభాగంలో అంతర్గత ఎంపికకు ( ఇంటర్నల్ ఛాయస్ ) అవకాశం కలదు.

| విభాగం | ప్రశ్నల రకం | ప్రశ్నల సంఖ్య | మార్కులు | మొత్తం మార్కులు |
|---|---|---|---|---|
| I | Objective Type **(లక్ష్యాత్మక ప్రశ్నలు)** | 12 | 1/2 | 6 |
| II | Very Short Answer **(అతి లఘు ప్రశ్నలు)** | 8 | 1 | 8 |
| III | Short Answer **(లఘు ప్రశ్నలు)** | 8 | 2 | 16 |
| IV | Essay **(వ్యాసరూప ప్రశ్నలు )** | 5 | 4 | 20 |
| | **మొత్తం** | 33 | | 50 |

- భాషల విషయం లో స్వల్ప మార్పు ఉంది.

**పరీక్షా వ్యవధి:**

5. పరీక్ష వ్యవధి మునుపటిలానే 2.45 గంటలు ఉంటుంది. ప్రశ్నపత్రం చదవడానికి 15 నిమిషాలు, పరీక్ష రాయడానికి 2.30 గంటలు.

- OSSC main language/ First Language Composite Course and Second language పరీక్ష వ్యవధి 3: 15 గంటలు ఉంటుంది. ప్రశ్నపత్రం చదవడానికి 15 నిమిషాలు, పరీక్ష రాయడానికి 3.00 గంటలు.
- First Language Composite Paper-II కు 1:45 గంటలు. ప్రశ్నపత్రం చదవడానికి 15 నిమిషాలు, పరీక్ష రాయడానికి 1.30 గంటలు.

**ఆన్సర్ బుక్ లెట్ :**

6. నాలుగు పేజీల ప్రధాన జవాబు పత్రం, అదనపు జవాబు పత్రాల స్థానం లో 24 పేజీల ఆన్సర్ బుక్ లెట్ (గీతలు లేని) ఇవ్వడం జరుగుతుంది.

**సబ్జెక్టు వారి ఉత్తీర్ణత సాధించవలసిన కనీస మార్కులు:**

7. ప్రతి సబ్జెక్టు నందు (సెకండ్ లాంగ్వేజ్ మినహా) ఉత్తీర్ణతకు సాధించవలసిన కనీస మార్కులు 35 (35%) . సెకండ్ లాంగ్వేజ్ ఉత్తీర్ణతకు సాధించవలసిన కనీస మార్కులు 20.

- ఒక సబ్జెక్టు నందు రెండు పేపర్స్ వుంటే, రెండు పేపర్స్ నందు సాధించిన మొత్తం మార్కులను కలిపి ఉత్తీర్ణతను లెక్కవేస్తారు. అనగా ఒక సబ్జెక్టుకు సంబంధించిన రెండు పేపర్లలో విడివిడిగా 18 మార్కులు పొందవలసిన అవసరం లేదు.
- ఉదాహరణకు ఒక విద్యార్థి ఒక సబ్జెక్టులోని పేపర్ –1 నందు 7 మార్కులు మరియు పేపర్ – 2 నందు 28 మార్కులు సాధిస్తే, అతని మొత్తం మార్కులు 35 కావున విద్యార్థి ఆ సబ్జెక్టు నందు ఉత్తీర్ణుడయినట్టుగా పరిగణిస్తారు.
- మరొక ఉదాహరణ, విద్యార్థి తను హాజరైన పేపర్ – 1 నందు 0 ( సున్నా) మార్కులు సాధించి, పేపర్ –2 నందు 35 మార్కులు సాధించిన సందర్భంలో కూడా మొత్తం మార్కులు 35 కావున విద్యార్థి ఆ సబ్జెక్టు నందు ఉత్తీర్ణునిగా పరిగణిస్తారు.

**గ్రేడ్‌ల కేటాయింపు :**

8. మార్క్స్ మెమో నందు ప్రతి పేపర్‌లో సాధించిన గ్రేడ్‌ను కూడా చూపడం జరుగుతుంది. అయితే సబ్జెక్టు గ్రేడ్‌ను మొత్తం రెండు పేపర్స్ నందు సాధించిన మార్కుల ఆధారంగానే కేటాయించబడుతుంది.

9. కింది పట్టిక సబ్జెక్టు గ్రేడ్ అన్నది ఏ విధంగా రెండు పేపర్స్ నందు వచ్చిన మొత్తం మార్కుల ఆధారంగా కేటాయించబడుతుందో సోదాహరణగా వివరించబడింది.

| | పేపర్ -1 | పేపర్ -1 గ్రేడ్ | పేపర్ -2 | పేపర్ -2 గ్రేడ్ | మొత్తం మార్కులు | సబ్జెక్ట్ గ్రేడ్ | సబ్జెక్ట్ గ్రేడ్ పాయింట్స్ |
|---|---|---|---|---|---|---|---|
| విద్యార్థి -1 | 17 | E | 50 | A1 | 67 | B2 | 7 |
| విద్యార్థి -2 | 0 | E | 46 | A1 | 46 | D1 | 4 |

| | పేపర్ -1 | పేపర్ -1 గ్రేడ్ | పేపర్ -2 | పేపర్ -2 గ్రేడ్ | మొత్తం మార్కులు | సబ్జెక్ట్ గ్రేడ్ | సబ్జెక్ట్ గ్రేడ్ పాయింట్స్ |
|---|---|---|---|---|---|---|---|
| విద్యార్థి -1 | 20 | D2 | 24 | D1 | 44 | D1 | 6 |
| విద్యార్థి -2 | 18 | D2 | 21 | D1 | 39 | D2 | 4 |

**గమనిక :** మార్క్స్ మెమో నందు గ్రేడ్‌లను మాత్రమే చూపిస్తారు. మార్కులను ప్రదర్శించరు. పైన అవగాహన నిమిత్తం చూపబడింది.

**మార్కుల పరిధి మరియు సంబంధిత గ్రేడ్‌లు :**

| 1st, 3rd లాంగ్వేజ్ మరియు లెక్కలు, సైన్సు, సాంఘిక శాస్త్రం - మార్కుల వ్యాప్తి | పేపర్ వారి మార్కుల వ్యాప్తి | గ్రేడ్ | 2nd లాంగ్వేజ్ మార్కుల వ్యాప్తి | గ్రేడ్ | గ్రేడ్ పాయింట్స్ |
|---|---|---|---|---|---|
| 92 – 100 | 46 – 50 | A1 | 90 – 100 | A1 | 10 |
| 83 – 91 | 41 – 45 | A2 | 80 – 89 | A2 | 9 |
| 75 – 82 | 37 – 40 | B1 | 70 – 79 | B1 | 8 |
| 67 – 74 | 33 – 36 | B2 | 60 – 69 | B2 | 7 |
| 59 – 66 | 29 – 32 | C1 | 50 – 59 | C1 | 6 |
| 51 – 58 | 25 – 28 | C2 | 40 – 49 | C2 | 5 |
| 43 – 50 | 21 – 24 | D1 | 30 – 39 | D1 | 4 |
| 35 – 42 | 18 – 20 | D2 | 20 – 29 | D2 | 3 |
| Below 34 | Below 17 | E | Below 19 | E | - |

10. ఉదాహరణకు ఒక విద్యార్థి పేపర్ – 1 లో 43 మార్కులు పొందితే అతని పేపర్ గ్రేడ్– 2, అదే విద్యార్థి పేపర్– 2 నందు సాధించిన మార్కులు 49 అయితే అతని పేపర్–2 గ్రేడ్ A1 . విద్యార్థి సబ్జెక్టు మొత్తం మార్కులు 43+ 49=92 కనుక సబ్జెక్టు గ్రేడ్– A1. సబ్జెక్టు గ్రేడ్ పాయింట్స్ 10 వచ్చినట్లు పరిగణించబడుతుంది.

- GPA పాయింట్స్ కేటాయింపు పద్ధతిలో ఏ మార్పు లేదు .

- మరింత సమాచారం మరియు సబ్జెక్టు వారి వివరాలు https://www.youtube.com/watch?v=6rh8eO0bC8s&t=6899s లో అందుబాటులో కలవు .

**పదవ తరగతి పరీక్షల కోసం పిల్లల్ని మానసికంగా సంసిద్ధుల్ని చేయడం**

11. పదవ తరగతి పరీక్షల కోసం పిల్లల్ని మానసికంగా సంసిద్ధుల్ని చేయడానికి, వారు చక్కగా పరీక్షలు రాసేందుకు గాను, ఒత్తిడి లేని వాతావరణాన్ని కల్పించడానికి జిల్లా విద్యాశాఖాధికారులు ఈ కింది చర్యలు చేపట్టాలి:

**పాఠశాలలో అవగాహనా కార్యక్రమం:** ప్రతి పాఠశాలలోను మార్చి నెల మొదటివారంలో, ఒకరోజు ఉదయం లేదా సాయంకాలం ఒక అవగాహనా సదస్సు నిర్వహించాలి. ఇందులో విద్యార్థులకు పరీక్షలు ఎలా రాయాలి, ఏ విధంగా మానసికంగా సంసిద్ధులు కావాలి అన్న అంశం మీద స్థానికంగా ఉన్న చక్కని వక్తలతో, వ్యక్తిత్వ వికాస నిపుణులతో అవగాహనా ప్రసంగాలు చేపట్టాలి. విద్యార్థులకు ఏవైనా సందేహాలు, అపోహలు ఉంటే వాటిని నివృత్తి చేయాలి. వారిలో ఉత్సాహాన్ని, ఆత్మస్థైర్యాన్ని పెంపొందించాలి. ఆ సమావేశానికి తల్లిదండ్రుల్ని కూడా ఆహ్వానించడం అభిలషణీయం.

**పత్రికా ప్రకటన:** జిల్లాలో గల విద్యార్థులందరికీ పరీక్షల గురించి అవగాహన కలిగించే విధంగా పైన పేర్కొన్న విషయాలు మరొకమారు వారికీ, వారి తల్లిదండ్రులకీ తెలిసే విధంగా ఒక పత్రికా ప్రకటన ఇవ్వాలి.

**నోటీసు బోర్డులో వివరాలు ప్రదర్శించడం:** పైన చెప్పబడ్డ వివరాల్ని ఒక ప్రకటన రూపంలో విద్యార్థులందరి సమాచారం కోసం పాఠశాల నోటీసుబోర్డులో ప్రదర్శించాలి.

**విద్యాశాఖాధికారులు వీలైనన్ని పాఠశాలలు సందర్శించాలి:** పరీక్షలు ప్రారంభమయ్యే లోపు జిల్లా విద్యాశాఖాధికారులు, సమగ్ర శిక్షా అధికారులు, ప్రాంతీయ సంయుక్త సంచాలకులు, డివిజనల్, మండల స్థాయి అధికారులు వీలైనన్ని ఉన్నత పాఠశాలలు సందర్శించి విద్యార్థుల్ని ముఖాముఖి కలుసుకుని వారితో సంభాషించాలి.

**ముఖ్యంగా –**

- విద్యార్థులు ప్రశాంతతో, భయరహిత వాతావరణంలో పరీక్షలు రాసేలా చేయడానికి.
- పరీక్షలలో న్యాయమైన ప్రవర్తనకు భరోసా ఇవ్వడానికి.
- విద్యార్థులను ప్రేరేపించడానికి.
- పరీక్షలలో రాణించడానికి అవసరమైన మెలుకువలు అందించడానికి.

- సందేహాలను నివృత్తి చేయడం మరియు ఏద్రైనా భయాలను ఉంటే వాటిని తొలగించడానికి.
- పరీక్షలు అంటే ఒకరి సామర్థ్యాన్ని అభినందించడానికి వారు మరింతగా ఎదగడానికి మరియు మరిన్ని విజయాలకు సాధించడానికి ఒక సోపానం అని వారికి తెలియచెప్పడానికి చర్యలు చేపట్టాలి.

12. పై ఆదేశాలను అమలు పరచడం మీద తీసుకుంటున్న చర్యలను ఎప్పటికప్పుడు ప్రధానకార్యాలయానికి నివేదిస్తుండాలి.

**వాడ్రేవు చినవీరభద్రుడు**

**కమిషనర్, పాఠశాల విద్య (పూ.అ.బా)**

1. అందరు జిల్లావిద్యాశాఖాధికారులకు
2. అందరు సమగ్ర శిక్షా అదనపు కో ఆర్డినేటర్లకు
3. అందరు ప్రాంతీయ సంయుక్త సంచాలకులకు
4. డైరెక్టరు, ప్రభుత్వ పరీక్షలు, గొల్లపూడి
5. అందరు జిల్లా కలెక్టర్ల సమాచారం నిమిత్తం సమర్పించనైనది
6. దీని ప్రతి ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి, పాఠశాల విద్యాశాఖ వారి సమాచారం నిమిత్తం సమర్పించనైనది
7. గౌరవనీయ పాఠశాల విద్యాశాఖామాత్యుల కార్యాలయంలో ప్రత్యేకాధికారివారికి.

Signature Not Verified

Digitally signed by VADREVU CHINA VEERABHADRUDU
Date: 2020.02.26 06:18:21 IST
Reason: Approved